క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఓడీ చెరువు: ఓడీ చెరువు సచివాలయం-1 పరిధిలోని వేమారెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, బాబా సాహెబ్ పల్లి, మారేవాండ్లపల్లి గ్రామాల్లో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తారన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ తిప్పయ్యగారిపల్లి, రెడ్డికుంట తండాకు చెందిన 11 కుటుంబాలు శుక్రవారం టీడీపీని వీడి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నల్లసింగయ్యగారిపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో తిప్పయ్యగారిపల్లికి చెందిన టీడీపీ మాజీ వార్డు సభ్యుడు లక్ష్మినారాయణ, క్రియాశీలక సభ్యులు ఎస్.సోమశేఖర్‌రెడ్డి, యు.రమణ, కే.సోమశేఖర్‌రెడ్డి, కే.ఈశ్వరయ్య, వీ.కోటప్ప, ఎం.రమణారెడ్డి, రెడ్డికుంట తండాకు చెందిన బీ.నాగరాజునాయక్, ఎం.చిన్ననారాయణ నాయక్, బీ.హనుమంతు నాయక్, బీ.నరసింహులు నాయక్ వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్శితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయి నాయక్, నాయకులు గంగిరెడ్డి, వీ.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'స్పందించు-సాయమందించు'కు విరాళం



చెక్కు అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

కదిరి అర్బన్: ఆర్డీటీ చేపట్టిన స్పందించు-సాయమందించు (ఇండియా ఫర్ ఇండియా) కార్యక్రమానికి శుక్రవారం కదిరికి చెందిన ప్రభాకర్‌రెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీటీ ప్రతినిధులకు అందజేశారు.

నేడు రాతి దూలం లాగుడు పోటీలు

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఏటిగడ్డ ఆంజినేయస్వామి ఆలయం వద్ద శనివారం ఉదయం 8 గంటలకు రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహకారంతో నిర్వహించే ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.15 వేలు, 4వ బహుమతి రూ.10 వేలు అందజేస్తారన్నారు.

వైఎస్సార్‌సీపీలో పది కుటుంబాలు చేరిక



ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

రామగిరి: మాజీ మంత్రి పరిటాల సునీత సొంత గ్రామమైన వెంకటాపురానికి కూత వేటు దూరంలోని కొత్తగ్యాదికుంటలో పది దళిత కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన మిద్దె నరసమ్మ, వరలక్ష్మి, ముత్యాలక్క, కుళ్లాయమ్మ, పెద్దక్క, సిరిపాకుల లక్ష్మి, సాలక్క, నరసింహమూర్తి, చంద్రయ్య, ముత్యాలయ్య తదితర కుటుంబాలు ఎంఎల్ఏ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో అనంతపురంలో పార్టీలోకి చేరాయి. వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా టీడీపీకోసం కష్టపడినా తగిన ప్రాధాన్యత లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కురుబ ముత్యాలప్ప, సింగిల్‌విండో ప్రెసిడెంట్ ముత్యాలు, నాయకులు జేష్ఠ్యరామయ్య, బోయ నాగేంద్ర, బండారు అనిల్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



కదిరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ధర్మవరం: ప్రభుత్వ పనీతీరుపై అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



నల్లమాడ: పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యేలు సిద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి
- ఉత్సాహంగా ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్'

కదిరి: 'అనతి కాలంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు. ఎవరి నోట విన్నా 'జగనన్నే మా నమ్మకం' అంటున్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజలే మా బలం' అని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి జగన్ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తూ ఇంటి తలుపునకు సీఎం జగన్ బొమ్మ ఉన్న స్టిక్కర్‌ను అతికించారు. అంతకు మునుపు స్థానిక వాటర్ ట్యాంకు ప్రాంగణంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో సుదీర్ఘంగా మాట్లాడారు. ఏపీలో ఈ నాలుగేళ్లలోనే సంక్షేమ పథకాల ద్వారా రూ.2 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చంద్రబాబు లాగా బీద అరుపులు అరవకుండా సీఎం జగన్ పేదల సంక్షేమం కోసమే తపిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్ కీలక పదవులు కట్టబెట్టడంతో పాటు అన్నింటిలోనూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని గుర్తు చేశారు. 'దళితుల ఇండ్లల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా?.. బీసీలు జడ్జీలుగా పనికొస్తారా? నాయీ బ్రాహ్మణుల తోక కత్తిరిస్తా..' ఇలా చంద్రబాబు గతంలో అన్న మాటలను గుర్తు చేశారు. గత చంద్రబాబు పాలనకు-జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని 150 మూరుమూల గ్రామాలకు రోడ్లు వేశామన్నారు. ప్రతి చెరువునూ కృష్ణా జలాలతో నింపినట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు కదిరి ప్రజలకిచ్చిన బైపాస్ రోడ్డు హామీని కూడా సుమారు రూ.250 కోట్లతో పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్

ధర్మవరం: దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి జనరంజక పాలనను అందిస్తున్న జగనన్నతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 7వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు బచ్చు రామలింగేశ్వరస్వామి ఆలయంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార స్టిక్కర్లను, బుక్‌లెట్‌లను ఉంచి పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులో ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రతి ఇంటి వద్ద జగనన్న స్టిక్కర్‌ను అతికించారు. ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిలా గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల భాగస్వామ్యంతో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు, సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, సాయికుమార్, కౌన్సిలర్లు గడ్డం వరలక్ష్మి, బ్రహ్మ, జేసీబీ రమణ, వార్డు ఇన్‌చార్జ్‌లు గడ్డం రంగ, అంజి, రవి, తోపుదుర్తి వెంకటరాముడు, ఎస్పీ బాష పాల్గొన్నారు.

99.5 శాతం హామీల అమలు

నల్లమాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎమ్మెల్యేగా నన్ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రెడ్డిపల్లిలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువ కావడానికి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో 78 గ్రామ పంచాయతీలు, 20 మున్సిపల్ వార్డుల్లోని 45 వేల ఇళ్లను గృహ సారథులతో కలిసి సందర్శిస్తామన్నారు. గడిచిన నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మతాలు, పార్టీలకు అతీతంగా టీడీపీ సానుభూతిపరులకు సైతం సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను 99.5 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు దాదాపు 600 అబద్ధపు హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసగించారన్నారు. బ్యాంకుల్లో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలు ఇంటికి తెచ్చిస్తానని అక్కచెల్లెమ్మలకు హామీ ఇచ్చి.. మొండిచేయి చూపారన్నారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించిన కిట్ (బ్యాగు)ను భుజానికి తగిలించుకొని గడప గడపకూ వెళ్లారు. ప్రభుత్వానికి మీరు మద్దతు పలుకుతున్నట్లు అయితే 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కే.సూర్యనారాయణ, సచివాలయ మండల కన్వీనర్ ఏ.గంగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు నాగప్ప, చంద్రశేఖర్, బాబావలీ, షరీఫ్, సుబహాన్, యర్ర సూరి, సుబహాన్, రవింద్రారెడ్డి, హరినాథరెడ్డి, చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: 'మా నమ్మకం నువ్వే జగన్' అనేది ప్రజల నినాదమని జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బత్తలపల్లి, యర్రాయపల్లి, సంజీవపురం ఈదుల ముష్టూరు, లింగారెడ్డిపల్లి, పోట్లమర్రి, గుమ్మల్లకుంట, అప్పరాచెరువు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని 7 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్తు' అనే కార్యక్రమాన్ని ఆయా గ్రామాల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, సర్పంచ్ రహంతుల్లా, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లు లోకేశ్వరరెడ్డి, సుబ్బమ్మ, ఇక్బాల్ నరసింహులు పాల్గొన్నారు.

అమడగూరు: సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: మండలంలోని వెంగళమ్మచెరువులో పార్టీ కన్వీనర్ నరసారెడ్డి ఆధ్వర్యంలో గృహసారథులు, వలంటీర్లు మా నమ్మకం నువ్వే జగనన్నలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు.

తాడిమర్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి తాడిమర్రి, ఎం.అగ్రహారం గ్రామాల్లో ఇంటింటా పర్యటించారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ ఆల్లే సాయినాథ్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, విశ్వనాథ్, చిన్నగంగిరెడ్డి, లక్ష్మన్న పాల్గొన్నారు.

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ, కార్యకర్తలు, నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కపట్నం, బుచ్చయ్యగారిపల్లి, గూనిపల్లి సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. బుక్కపట్నం సర్పంచ్ నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గౌరమ్మ, పతంజలి, రవి, ఎంపీటీసీ పద్మ, సచివాలయాల కన్వీనర్లు పుష్ప, నారాయణస్వామి, శ్రీనివాసులు, వెంకట్రాముడు, ఎల్ఐసీ చంద్ర, దామోదర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగభూషణ పాల్గొన్నారు.

కొత్తచెరువు: గడప గడపకు తిరిగి ప్రజలకు జరిగిన మంచిని వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మైలసముద్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, మండల సచివాలయాల చైర్మన్ సాంబశివారెడ్డి, సచివాలయ కన్వీనర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్పీకుంట: పెడబల్లి, పి కొత్తపల్లి, మరికొమ్మదిన్నె, టీఎస్‌పల్లి, ఎదురుదోన గ్రామాల్లో గృహసారథులు ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, సర్పంచులు నాగమునీశ్వర నాయుడు, భారతమ్మ, ఉపసర్పంచులు రామకృష్ణ, సామిరెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని 12 సచివాలయాల పరిధిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు.

ప్రశాంతి నిలయం: నగర పంచాయతీ పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో చైర్మన్ ఓబులపతి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, సచివాలయాల మున్సిపల్ కన్వీనర్ సూర్యా గౌడ్, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మి, తిప్పన్న, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: మండలంలోని చారుపల్లి, సీ.రెడ్డివారిపల్లిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి తన తనయుడు కొత్తకోట చక్రధర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లిలో శుక్రవారం జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని ఎంపీపీ ఏవి రమణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, సర్పంచ్ కామాక్షమ్మ, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి , ఆదెప్ప, పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల పరిధిలోని ఎం ఆగ్రహారం, బొమ్మిరెడ్డిపల్లి, కె,పూలకుంట, నల్లచెరువు తలమర్లవాండ్లపల్లి గ్రామాల్లో ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ , శ్రీనాథ్‌రెడ్డి, యూసుఫ్ ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి,జొన్నా సుజాత,లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్,సానే హరినాథ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రామాంజనేయులు,సూర్య నారాయణరెడ్డి, యనమల హరినాథ్‌రెడ్డి, ఖాదర్‌బాష, శేఖర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, చంద్రాయుడు, భాస్కర్, కిరణ్‌మోహన్‌రెడ్డి, రామకృష్ణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం చిగిచెర్ల గ్రామంలో చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబయ్య, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: మండలంలోని కోటపల్లి, మల్లిరెడ్డిపల్లి, తనకల్లు-1, 2, గేమేనాయక్ తండాసచివాలయాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ హేమశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులనాయుడు పాల్గొన్నారు.

సీఎం జగన్ హామీలన్నీ నెరవేర్చారు



రెడ్డిపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: సంక్షేమాల సారథి సీఎం వైఎస్ జగన్ అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని రెడ్డిపల్లి బీసీ కాలనీలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. తద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. కుల, మతాలు, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జగనన్నకే సాధ్యమన్నారు. గడిచిన నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి ఒకటి కంటే ఎక్కువ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరినట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్లు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనే గాక ఇవ్వని మరెన్నో హామీలను జగనన్న నెరవేర్చారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు సంక్షేమ పథకాలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి అమ్ముకోవడం ద్వారా జేబులు నింపుకున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కే.సూర్యనారాయణ, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సచివాలయాల మండల కన్వీనర్ గంగిరెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ రఘునాథరెడ్డి, స్థానిక నాయకులు నాగప్ప, చంద్రశేఖర్, బాబావలీ, షరీఫ్, సుబహాన్, రవీంద్రారెడ్డి, హరినాథరెడ్డి, చక్రి, రవి పాల్గొన్నారు.

గిరిజనులందరూ ఏకం కావాలి



మాట్లాడుతున్న ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు అంజినాయక్

ఓడీ చెరువు: గిరిజనులకు చట్టసభల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు అంజినాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బంజారా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన, బంజారాల సమస్యలను పరిష్కరించే పార్టీకే మద్దతు పలకాలన్నారు. గిరిజన, బంజారా బిడ్డలే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీల గెలుపును నిర్ణయిస్తారని తెలిపారు. గిరిజనులందరూ ఏకం కావాలన్నారు. కలసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు. అప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా రాణిస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం నుంచి గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు కేటాయించాలన్నారు. బీసీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాలేనాయక్, జాయింట్ సెక్రటరీ రంగాలాల్ నాయక్, మోహన్ నాయక్, జిల్లా యూత్ కార్యదర్శి రాజునాయక్, లక్ష్మీబాయి, మండల గిరిజన నాయకులు మోహన్ నాయక్, సుధాకర్ నాయక్, రమణ నాయక్, బాలాజీ నాయక్, గోపాల్‌నాయక్, బాబునాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



ధర్మవరం అర్బన్: మార్కెట్ వీధి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ధర్మవరం అర్బన్: పాపులను సైతం క్షమించే గొప్ప మనసున్న దేవుడు యేసు ప్రభువు అని పాసర్లు అన్నారు. మార్కెట్ వీధిలోని సీఎస్ఐ చర్చి, రైల్వే క్వార్టర్స్‌లోని ఆంధ్రా తదితర చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. అనంతరం చిన్నారులు యేసు ప్రభువు పాటలకు నృత్యాలు చేసి అలరించారు.

బత్తలపల్లి/ఓడీచెరువు: మండలంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు జీవిత విశేషాలపై గేయాలను ఆలపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రిష్టియన్‌లు బత్తలపల్లికి చేరుకుని చర్చిలలో ప్రార్థనలు చేశారు.

నిబంధనల మేరకు రైతులకు పరిహారం



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్

ఓడీ చెరువు: మండలంలో వెళ్తున్న 716జీ నేషనల్ హైవే రోడ్డు విస్తరణకు సంబంధించి భూములు కోల్పోతున్న రైతులతో శుక్రవారం తహసీల్దార్ శ్రీధర్ పలు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోవు రైతులకు సంబంధించి 3జీ సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. రైతులు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేయాల్సి ఉంటుందన్నారు. అయితే పరిహారం ఏమాత్రం అందుతుందన్న విషయం తెలియచేయాలని రైతులు కోరారు. ప్రస్తుత మార్కెట్ విలువతో పరిహారం చెల్లిస్తే రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. మార్కెట్ విలువ పది రెట్లు పెంచి ఇవ్వాలని.. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని పలువురు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీలత, నరసింహులు, రమణ, గ్రామ కార్యదర్శులు రామలింగారెడ్డి, విశ్వనాథరెడ్డి, కల్యాణి, ఓడీసీ, నున్నంపల్లి, ఇనగలూరు, మిట్టపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ముదిగుబ్బ: మండల పరిధిలోని మలకవేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. అంటువ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, తల్లి, పిల్లల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై డాక్టర్ లక్ష్మి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ లక్ష్మీనరసమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సీహెచ్ఓ దివ్యశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, కృష్ణవేణి, స్టాఫ్ నర్సులు శైలజ, వినయ్‌కుమార్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

కదిరి టౌన్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో టవర్ క్లాక్, మున్సిపల్ కార్యాలయం వరకూ అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ర్యాలీ కొనసాగింది. ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ఐనుద్దీన్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఎస్వీ కృష్ణారెడ్డి, ఏరియా ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: నేటి సమాజంలో ఒత్తిడి, ఆందోళనతో ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారని రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణుడు నరసింహులు తెలిపారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీలోని మధు కంటి వైద్యశాలలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు.

భూముల వేలం అడ్డుకుంటాం

పుట్టపర్తి టౌన్: తలుపుల మండలం వేపమానిపేటలో నిర్వహించే ఓబుళేసుడి మాన్యం భూముల బహిరంగ వేలాన్ని అడ్డుకుంటామని ఎమ్మార్పీస్ నాయకులు శుక్రవారం హెచ్చరించారు. ఈ వివాదంపై హైకోర్టులో కేసు నడుస్తోందని బేకరి గంగాధర్, శ్రీరాములు నరశింహులు, సాయి, రామయ్య తదితరులు తెలిపారు. దళితులకు ప్రత్యాన్యాయ భూములు చూపించిన తరువాత వేలం వేయాలన్నారు.

14న వామపక్షాల పాదయాత్ర

పుట్టపర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై ఈనెల 14 నుంచి 29 వరకూ వామక్షాలు చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ విధానాలకు ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామకృష్ణ, గంగాద్రి, అంజనేయులు, బయన్న, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ ఆస్తుల్ని కాపాడుకుందాం

ఎన్పీకుంట: మండలంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల్ని పరిరక్షించుకుందామని జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మొగల్ నూరుల్లా అన్నారు. శుక్రవారం స్థానిక జామియా మసీదును ఆయన సందర్శించి, మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకూ 12 ఎకరాల వక్ఫ్ ఆస్తుల్ని గుర్తించామన్నారు. అనంతరం మండల ఖాజీ హజ్రత్ యూసుఫ్, మసీదు కమిటీ సభ్యులు చైర్మన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మసీదు ముతవల్లి అస్లాం, కమిటీ సభ్యులు బాబాఫకృద్దీన్, ఖాసిం, రహంతుల్లా, గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ ఎస్ఐగా దాదాపీర్

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌గా దాదాపీర్‌ను నియమించారు. జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాలతో ఇక్కడ పని చేస్తున్న బాబ్జాన్‌ను వీఆర్‌కు పంపారు. వీఆర్‌లో ఉన్న దాదాపీర్‌ను రూరల్ ఎస్ఐగా నియమించారు.

బంజారా మండల కమిటీ ఎంపిక

ముదిగుబ్బ: ఆల్ ఇండియా సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం జనరల్ సెక్రటరీ చక్రేనాయక్ ఆధ్వర్యంలో బంజారా మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సేవేనాయక్, మండల అధ్యక్షుడిగా అంజినాయక్, సెక్రటరీ గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దీరు నాయక్, ఉపాధ్యక్షులుగా మినీబాయి, లక్ష్మీబాయి, కార్యదర్శులుగా రవిశంకర్ నాయక్‌ను ఎన్నుకున్నారు.

9న 'ఆసరా' సంబరాలు

రామగిరి: పేరూరులో ఈనెల 9న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సరస్వతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హాజరవుతారన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

చెన్నేకొత్తపల్లి: రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ కవితాదేవి తెలిపారు. రామగిరి మండలం గరిమేకలపల్లి (బీసీ-సి), చెన్నేకొత్తపల్లి మండలం గొల్లవాండ్లపల్లి(బీసీ-ఇ), అంగన్‌వాడీ హెల్పర్స్ రామగిరి మండలంలోని రెడ్డివారిపల్లి (ఓసీ), తిమ్మాపురం(మెయిన్) (బీసీ-డి), గరిమేకలపల్లి (మెయిన్) (ఎస్‌సీ), చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదింటి (మెయిన్) (బీసీ-బి), ముష్టికోవెల (మెయిన్) (ఓసీ), కనుముక్కల (బీసీ-డీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.